# పందిరాటలు



**ఆప్త చైతన్య**

ఎండలోబడి వగర్చుకుంటూ ఊరు ముందున్న డెప్పి ఎక్కి వస్తోన్న ఒకతన్ని చూశాడు సుక్కు. ఆ వస్తోన్నతని బట్టలు మసిగుడ్డల్లా వున్నాయి. జుట్టు రెల్లుదుబ్బులా వుంది. గెడ్డం కొబ్బరి పీచులా... చెమటకారుతోన్న ముఖం ఊటనేలలా వుంది.

ఊరవతల విప్పచెట్టు నీడలోకి వచ్చిఉస్సురంటూ నిలబడ్డాడతను.

"ఏ ఊరు మన్ది?" చుట్ట ముట్టిస్తూ అడిగేడు సుక్కు.

"పార్తీపురం..." · రుమాల్లాంటి గుడ్డముక్కతో ముఖం తుడుచుకుంటూ చెప్పాడతను.

"ఒవులు కావాల?"

"సుక్కు... బిడ్డిక సుక్కు"

"నానే సుక్కంతే.. నాతో యేటి పని?"

"నువ్వేనా, అన్నా! నుయ్యి కోసరం నువ్వు దరకాస్తులెట్నావు గదా! ఎమ్మీవోగోరు నన్ను పంపీచేరు...

... మన్ను సూస్సి ఎక్కడ ఎంత లోతు తవ్వితే నీళ్ళు పడతాయో సెప్పీగల్ను. అది నా సిన్నప్పటి కాన్నించీ నా కబ్బీసిన యిజ్జ...

... సక్కటి జాగా సూస్సి నుయ్యి తవ్వీమన్రు ఎమ్మీవోగోరు..."

ఆ మాటతో సుక్కు ముఖం కొండమల్లెపువ్వులా విచ్చుకుంది.

ఊటగెడ్డ ఆ వూరికి నాలుగైదు ఫర్లాంగుల దూరంలో వుంది. వేసవికాలంలో ఆ గెడ్డ నుంచి అందరికీ కావలసినన్ని నీళ్ళు దొరకవు. చచ్చీచెడీ మూడు కిలోమీటర్ల దూరంలో వున్న నాగావళికే వెళ్ళి యింత దూరమూ యిన్ని ఎత్తులూ ఎక్కి నీళ్లు తెచ్చుకోవాల్సిందే.

సుక్కు ఆ వూళ్లో అంతో యింతో చదవటం - రాయటం వచ్చిన ఒకే ఒక్క వ్యక్తి. ఎలాగయినా ఊరికి నీటి ఇబ్బంది లేకుండా చెయ్యాలన్న తలపు సుక్కులో కలిగింది. కలిగిందే తడవు తనకు తోచిన రీతిలో ఒక దరఖాస్తు రాసి కూనేరు సంతలో ఎమ్మీవోకి యిచ్చాడు. ఆ తర్వాత... అదే పనిగా ఏ అరవైసార్లో ఎమ్మీవో ఆఫీసు చుట్టూ తిరిగాడు. ఎలాగైతేనేం చివరికి సాధించుకోగలిగాడు. ఒక నుయ్యి మంజూరయ్యింది.

"ఇప్పటికి గార్నమింటోలకి మా మీద్దయ గలిగినా దన్నమాట... రా!" అంటూ వూళ్ళోకి దారితీశాడు సుక్కు. అనుసరించాడు 'అతను.'

రెండు వరసల వూరిళ్ళు - ఆ వూరు. గడపలలో ఆడా - మగా, ముసిలీ - ముడగా కూచున్నారు.

ఆడవాళ్ళు అర్థనగ్నంగా ... వాళ్ళ ఒళ్ళో పిల్లలు పాలు తాగుతున్నారు.

ఇరిడి చెక్కతో చేసి గడపలో పాతిన రోట్లో కొంతమంది జొన్నలు దంచుతున్నారు. వాళ్ళ గొంతులో సవరపాట తియ్యని కూనిరాగమై గాల్లో తేలుతోంది.

ఓ గడపలో ఆరుగురేడుగురు స్త్రీలు బియ్యం

పోకపోసి బాగుచేస్తున్నారు. ముసిలోళ్ళు నులక మంచాల మీద కూచొని అడ్డపాగ వేసుకున్నారు.

ఒక్కో ఇల్లూ దాటుకుంటూ సుక్కు, 'అతను' నడుస్తున్నారు.

"నీ పేరేటి?" అడిగేడు సుక్కు.

"సత్తెం... సత్తెం అన్నా!" అన్నాడతను నదుస్తూనే.

ఆ పేరు విన్న సుక్కు ఒక్క క్షణం ఆగిపోయేడు. అతని గుండెలో వెయ్యి తుపాకులొక్కసారి పేలినట్టయ్యింది. ఇరవయ్యేళ్ళ క్రితం కొండకి ప్రాణం పొయ్యడానికి ప్రాణం వదిలిన సత్యం మాష్టారు గుర్తుకొచ్చారు.

"... అందరూ సత్తిబాబంతారన్నా!" అన్నాడు సత్యం.

సుక్కు కదిలేడు.

తన ఇంటి గడపలో మంచం వాల్చేడు.

సత్తిబాబు కూచున్నాడు.

గ్లాసెడు మజ్జిగ తెచ్చిచ్చాడు సుక్కు.

గుటగుటా తాగేడు.

అంతలో జన్ని ముసిలోడు, మంగడు, సాంబురుగాడు... వచ్చి చేరారు.

"ఓరే... గార్నమింటోలు మనూరికి నుయ్యిచ్చినార్రా... ఇదిగీ మడిసిని పంపేరు" వాళ్ళతో అన్నాడు సుక్కు.

ఆ మాట పక్కింటి బూది చెవిలో పడింది. పరుగు పరుగునా ఇంటింటికీ వెళ్ళి అందరికీ చెప్పింది. మరో నిముషంలో సుక్కు వాకిట్లో గిరిజన మహిళలంతా చేరిపోయారు.

"ఇదిగీ మడిసేనే నుయ్యి తవ్వినోడు..." అంది బూది.

"ఔనౌను... అలాగే వున్నాడు - నుయ్యి తవ్వినోడ్లాగే.." అని కిసుక్కునా నవ్వింది మంగి. అందరూ నవ్వేరు.

"ఏటనే గోల? మీరంతేల ఎలిపొచ్చినారు - ఏటిక్కడ బాగోతవాడతన్నాది?!" ఆ నవ్వినోళ్ళని కసిరేడు జన్ని తాత.

"సూడనీ తాతా! ... నుయ్యి అలకోసంవే గదా... దూరంవెల్లి నీల్లు తెచ్చుకునే బాద తప్పోద్దని సరదా. .."

... పదిమీ ఊరు సుట్టూ ఓ పాలి తిరిగి ఎక్కడాట తవ్వితే నీల్లు బాగా పడతాయో సూద్దుం గానీ..." అన్నాడు సుక్కు సత్తిబాబుతో.

"పదయితే.." అంటూ లేచాడు సత్తిబాబు.

ఆ వూరి మొదట్లో సగం సగం నిర్మాణంలో ఆగిపోయిన రెండు సర్కారువారి బిల్డింగుల వైపు కదిలారు. వాటినంతవరకూ కట్టి ఎన్నేళ్ళయిందో! పునాదుల మీద ఎనిమిదడుగుల వరకూ లేచిన గోడల్లోంచి వర్షానికి ఇటుకలు కరిగి జారిన మరకలతో అసహ్యంగా కనిపిస్తున్నాయి. పునాదుల చుట్టూ పిచ్చి మొక్కలు జాలుగా పెరిగిపోయాయి.




జయదేవ్ బాపూగారిని కలిసిన ఓ సందర్భంలో ఆయనంతకు రెండ్రోజుల క్రితం చూసిన కన్నడ దర్శకుడు పుట్టన్నగారి 'రంగనాయకి' సినిమా గురించి వారికి చెప్పాడు. కథేమిటని బాపూగారడిగారు.

"ఓ రంగస్థల నటి క్రమేణా సినిమా నటి అవుతుంది. ఆ తర్వాత తారాపథాన్నందుకుంటుంది. ఆ స్టేజీ చేరుకున్నాక ఆ సినీనటికి కలిగే ప్రాబ్లమ్సూ వగైరాల గురించిన కథండీ" అన్నాడు జయదేవ్.

"తారా పథాన్నందుకున్న సినీ నటికి ప్రాబ్లమ్సేమి వుంటాయ్!! ఆవిడతో ప్రొడ్యూసర్లకీ, డైరెక్టర్లకీ కదా ప్రాబ్లమ్సు??" అన్నారు సినీ అనుభవం బాగా వున్న బాపూగారు.

— బద్దిగం పాండురంగారెడ్డి

వాటికి కొద్ది దూరంలో ఓ ఇరవై అడుగుల పొడవైన పాక ఒకటి నిండా బస్తాలతో నిండు గర్భిణిలా వుంది. ఆ బస్తాల్లో అక్కడక్కడా కొన్నింటికి చిరుగులు పడి వాటిలోంచి కరక్కాయలు తొంగిచూస్తున్నాయి.

ఆ పాకలో ఓ మూల పెద్ద కాటా ఒకటి ముడుచుకొని, ఎన్ని దోపిడీల్నో చూసిన అనుభవాన్ని జీర్ణించుకుని మౌనంగా పడుకొనుంది. ఎవరూ చెప్పకుండానే, ఏ బోర్డూ లేకుండానే అది గిరిజన కార్పొరేషన్ గోడౌన్ అని ఇట్టే తెలిసిపోతుంది.

ఆ బిల్డింగులకి - ఆ పాకకి మధ్య చోటు చూశాడు సత్తిబాబు. అక్కడే నుయ్యి తవ్వడానికి నిర్ణయించాడు. ఇద్దరూ కలిసి విప్పచెట్టు నీడలోకి వచ్చారు.

"అన్నా! నీతోటి ఓ సంగతెప్పాల..." అంటూ ప్రారంభించేడు సత్తిబాబు.

"నాది సానా పెద్ద పేమిలీ... బోల్డన్ని ఆస్తిపాస్తులుండేవిగానీ తాగి తందనాలాడి మా అయ్య అంతా ముండల కోసం అర్పేసేడు. మాకు సిల్లి గవ్వ కూడా మిగల్లేదు. ఆ పనీ ఈ పనీ సేసి ఎలాగో ఒకలాగ ఈ సంసారం తోసుకొస్తన్నాను. పిల్లలు గలోడ్ని ... మీరంతా కలిసి నాకు సాయం జేత్తే మీ పేరు సెప్పకుంటాను. యన్జినీరో నా మీద్దయదల్చి నుయ్యి తవ్వుకోమన్నాడు. మీరు కూడా తలా ఒక సెయ్యేత్తే..."

ఆ వెనుకనున్న మంగడు మధ్యలో కలుగజేసుకొని, "అయింతేటంతావ్ బావ్... డబ్బిమ్మంతావేటి? మాకాడేట్నేదు ఈ గోసి గుడ్డల్తప్ప. అదే వున్నాదంతే గార్నమింటోళ్ళి మావేలడగాల?" అన్నాడు.

"అచ్చిచ్చీ మీరేల్డబ్బులెట్టాల? డబ్బులు ఆలే ఎడతారుగానీ ముందల పని జరగాల. కసింత పనయ్యేక కసింత డబ్బిత్తారు. మరికసింత జేత్తే మరికసింతిత్తారు... ఒక్కసారియ్యడు గార్నమింటు... అంచేత నాస్నెప్పేదేటంటే మీరంతా నా మీద్దయ దల్చి... సెమదానవనుకోని.. నాకు సాయింజేత్తే డబ్బుల్రాగానే మీది మీకు లెక్కబెట్టి యిచ్చెత్తాను..."

మళ్ళీ అడ్డు తగలబోయేడు మంగడు.

సుక్కు అతన్ని వారించేడు.

"అలాగే సత్తింబావ్... ఆ సంగతి మీటింగెట్టి మావోల్లందరికీ సెప్పాల. అప్పడుగానీ నాన్నీకేటీ సెప్పలేను. రేపు పెందిలకడ రా మల్లా..." అన్నాడు సుక్కు.

ఆ మాటతో సంతృప్తిగా తలాడించి సెలవు తీసుకున్నాడు సత్తిబాబు.

దూరంగా కాగు, తుమ్మ, విప్ప, పాసి, చింత, మామిడి చెట్ల మధ్యకు సాగిపోయిన సన్నని కాలిబాటలోంచి సత్తిబాబు ఆడవిలో కలిసి కనుమరుగయేంత వరకు అక్కడే నిలబడి చూసి వెనుదిరిగాడు ఊరివైపు సుక్కు.

* * *

చకచకా త్రవ్వకం కొనసాగింది.

పదడుగులు లోతు త్రవ్వేక నీరు పడలేదు - రాయి పడింది.

సుక్కు నీరుగారిపోయేడు.

సత్తిబాబు బుర్రగోక్కున్నాడు.

సూపరువైజరొచ్చి ఎమ్ బుక్ రాసుకుని వెళ్ళిపోయేడు.

ఒక నెల రోజుల వరకు మళ్ళీ ఆ నుయ్యి వైపు ఎవ్వరూ తొంగిచూడలేదు.

అకస్మాత్తుగా ఒక రోజు సత్తిబాబు వచ్చాడు. అతని వెనుక ఓ తాపీమేస్త్రి, విశ్రాంపురం నుంచి ఇద్దరు, లేసికల్లు నుంచి అయిదుగురు కూలీలొచ్చారు... సిమ్మెంటు మూటలొచ్చాయి... ఆ చుట్టుప్రక్కల రాళ్ళ పోగులు పడ్డాయి. పని ప్రారంభమైంది.

ముద్దుగా నుయ్యి చుట్టూ గోడ లేచింది.

"ఇదేటి సత్తింబావ్... నీల్లు లేని నుయ్యికి గట్టేల?" అడిగాడు సుక్కు.

"అదేటో గార్నమెంటోల పన్లు - ఎద్దీనిందంటే పెయ్యిని కట్టేమన్నెట్టుగుంటాయి. 'నీలు పడ్లేదు మొర్రో' అని నానెంత మొత్తుకున్నా ఇనకున్నా సూపర్వైజరు గోడ కట్టేమన్నాడు - మనం కట్టి

త్తన్నాంవంతే!" అన్నాడం సత్తిబాబు కళ్ళు అటూ యిటూ తిప్పతూ.

సుక్కుకి అర్థంకాలేదు.

* * *

మరో రోజు హడావుడిగా వచ్చాడు సత్తిబాబు.

"సుక్కూ! అయ్యిందేదో అయిపోనాది... మనం వేటి సెయ్యిగలం సెప్మ్... ఇయ్యాల నుయ్యి సూడ్డానికి యింజినీరుగోరొత్తన్నారు.. ఒత్తారు - సూత్తారు... నీల్లు పడ్లేదని తెలిసిపోనాదంతే మన బిల్లు మనకి మఁరాదు. ఏటి సెయ్యిడంవో నాకేటీ బోదపడకుంటన్నాది... ఈ తిరుగుల్లకి బోల్డంత కర్సయిపోనాది... మీరందరూ సెవట్లు కారిస్సీ సాయింజేసేరు. మీకు కానో పరకో యిచ్చుకోవాలా?! బిల్లు అవ్వాపోతే నానేటి సెయ్యిగల్ను సెప్మ్...!" అన్నాడు సత్తిబాబు.

సుక్కుకి ఇంకా అర్థంకాలేదు.

'అయ్యో పాపం!' అనుకున్నాడు.

"ఒకటి సేద్దుమేటి?" అన్నాడు సత్తిబాబు.

'ఏటీ?' అన్నట్టు చూశాడు సుక్కు.

"మరేట్లేదు... అయిన పనెలాగా అయిపోనాది... పన్లో పని.. ఒక పదిమంది ఆడోల్లని తీసుకొచ్చి ఏటి నుంచి నీల్లు తెప్పించి యిందల.. ఏటీ.. ఈ నుయ్యల పోస్సినాంవంటే ఇవాల్టి గండం గడిసిపోయినెట్టిగే.." అన్నాడు సత్తిబాబు.

ఆలోచనలో పడ్డాడు సుక్కు.

"ఏటన్నా! అనుమానంవా? .. నీకలపింటి అనుమానంవేటీ అక్కర్లేదు... ఇదిగిలాగ్గడిసిపోతే మందుగుండు ఎట్టించైనా నూతిల రాయిని బద్దల గొట్టించీపోతే మల్లప్పడదుగు... నా మాట నమ్ము! ఇందల దొంగతనంవేట్నేదు... తల్తోడు.." అంటూ సుక్కు ముఖంలోకి చూశాడు సత్తిబాబు.

సుక్కు అలాగే తలదించుకున్నాడు.

"అన్నా! పోనీ నీ మనసొప్పాపోతే... నా మాట మీద నీకు నమ్మకం కలగాపోతే ఈ పని సెయ్యొద్దులే! నా తల్రాత ఎలాగుంతే అలాగే జరుగుతాది... మాయా మరమం తెలీనోడికా బగమంతుడన్నేయం సేత్తాడా? సేత్తే ... అప్పోసప్పో సేస్సి మీ కూల్డబ్బులు మీకిచ్చీసి సేసిన అప్పకి ఊరోసుకు సత్తానంతే..." అంటూ సత్తిబాబు లేచి కళ్ళొత్తుకున్నాడు.

"అదిగాదు సత్తింబావ్... నాను నీ గురించి ఆలోసిత్తన్నానా?... ఇప్పడిలాగ నీల్లు నూతిల పోసెత్తాం... అయిపోతాది... దాంతో మా దప్పిక తీరిపోద్దా అనీ..."

"ఒస్సోసి... సెప్తన్నాను గదా... ఇదైపోనాక మందుగుండెట్టి బద్దలగొట్టించీనూ?! ... మీ వూరోల్లకి ఉపకారం సెయ్యికన్నా ఎలిపోతానా?! నానంతదుస్టున్నా సెప్మ్... నన్ను నమ్ము... ఆడోల్లని బెత్తాయించు... నీ పున్నెంవుంటాది..." సుక్కు గడ్డం పట్టుకుని బ్రతిమాలాడు సత్తిబాబు.

"గుడ్డోడికేటి కావాల సెప్మ్... సూపే కదా... అలాగే" అని సుక్కు సత్తిబాబు చెప్పిన పని చేశాడు.

ఇంజనీరొచ్చి చూసి వెళ్ళిపోయాడు.

ఆ వెనుకే సత్తిబాబూ వెళ్ళిపోయాడు.

* * *

సత్తిబాబు మళ్ళీ రాలేదు.

అప్పడప్పడు కూనేరు సంతలో మోటారు సైకిలు మీద సిల్కు బట్టల్లో వచ్చి కనిపించినా - మందుగుండు పెట్టి రాయిని పేల్చితే ఆ అదురుపాటుకి నూతిగోడ కూలిపోతాదని కుంటిసాకు చెప్పేవాడు. కూలీ డబ్బుల గురించి... బిల్లు అవ్వలేదనే అనేవాడు.

క్రమంగా సుక్కుకి పరిస్థితులు అర్థమయ్యాయి. సత్తిబాబు నూతుల కాంట్రాక్టులు మానేసి చెక్‌డామ్‌లు, స్కూలు బిల్డింగులూ చేస్తున్నట్టు తెలిసింది.

ఆ నూతిలో నీరు పడకపోతే పోయింది - ఇంకో ఏర్పాటు ఏదైనా చేసుకోకపోతే నీటి ఇబ్బంది తీరదని సుక్కు కలెక్టరు వరకూ ఎన్నో దరఖాస్తులు పెట్టాడు.

* * *

నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది.

నూతిపళ్ళెం మీద నిలుచున్న సుక్కు తూర్పు దిక్కు చూశాడు.

మెడ చుట్టూ భుజాల మీదుగా పచ్చని శాలువా కప్పకొని... నుదుటిమీద నిలువుగా... నిశ్చల దీపకళికలా ... ఎర్రగా... సిందూరం బొట్టు పెట్టుకున్నట్టున్న రెబ్బకొండని చూశాడు. ఆ కొండ మీద వెలుగుతోన్న సూర్యుణ్ణే చూశాడు.

'అప్పడూ - యిప్పడూ ఆ సూరీడే... ఆ కొండే; అప్పడూ - యిప్పడూ గొర్రె తోకలాంటి

## మౌనం

నిశ్శబ్దం మౌనం కాదు,
మాట్లాడకపోవడం మౌనం కాదు,
మూగతనం మౌనం కాదు,
మౌనం ఒక ప్రతిఘటన.
మనిషి మాత్రం విధించుకోగల్గిన
ఒక స్తబ్ధ స్థితి.
సముద్రాలను కడుపులోనో, కళ్ళలోనో
దాచుకోగల్గిన వాళ్ళు మాత్రమే
ఆచరించే వ్రతం.

మౌనం ఒక సంకేతం.
మౌనం
మహాభినిష్క్రమణానికి పూర్వరంగమే కాదు;
తిరుగుబాటు పవనానికి పూర్వ సిద్ధత కూడా.
మౌనం
మాటల వెల్లువకు ఆలోచనల ఇటుక తెర
మనిషి కోసం పరితపించడానికి
అవసరమయే విరామం.
మౌనం
ఒక తపస్సు
మౌనం ఒక ఆశ్రయం
మౌనం
మనిషి మనిషికీ ఒక ఆయుధం.

—ఆర్వీయస్ సుందరం

✦ ✦

## 'పేరు'న్న రచయిత

వివాదాస్పద 'సాటానిక్ వర్సెస్' రచయిత సల్మాన్ రష్దీ ఒకసారి తను వ్రాసిన నవల వ్రాత ప్రతిని తీసుకుని ప్రచురణ కర్త వద్దకు వెళ్ళాడట. ఆ ప్రచురణ కర్త రష్దీ చూపించిన వ్రాత ప్రతిని ఒకటి రెండుసార్లు అటూ ఇటూ త్రిప్పి "మేం పేరున్న రచయితల రచనలనే నవలలుగా ప్రచురిస్తాం" అన్నాడుట. వెంటనే సల్మాన్ రష్దీ "అయితే నా పేరు డి.హెచ్. లారెన్స్. మరి నా ఈ రచనను స్వీకరిస్తారుగా..." అని అడిగేడట వ్యంగ్యంగా.

— భమిడిపాటి వెంకటేశ్వరరావు




✦ ✦

ఆ బెత్తుడు బతుకే! బతుకులో తేడా ఎట్నేదు... బతుకు సుట్టూ తేడా ఔపడతన్నాది... ఇరవై యేళ్ళ నాటికి - యిప్పటికీ తేడా ఔపడతన్నాది... అప్పుడు సావ్‌కారి, పోలీసోడు, పారెస్టోడు బెల్లంసుట్టూ ఈగల్లాగ ఈ వూల్లెంట ముసిరీవోరు. ఇప్పుడు అల్ల తోబాటు కార్పురేసనోడు, కాంట్రాట్రు సేరిపోను...' ఆలోచిస్తూ దూరంగా ఊటగెడ్డ వైపు తలల మీదా కడవల్తో సాగిపోతున్న స్త్రీలను చూశాడు సుక్కు.

సత్తిబాబు ఘర్తుకొచ్చాదు.

'థూ... ఆడెమ్మా... ఎవుడ్ని నమ్మాలో... ఎవుడ్ని నమ్మగూడదో...' చుట్ట నోట్లోంచి తీసి తుపుక్కునా వూశాధు.

ఊళ్ళోకి కదిలాడు.

ఊరికా చివర ఓ యింటి ముందు ముగ్గురాడ పిల్లలు వాకిలి అలుకుతున్నారు. అక్కడే 'పరుపు' పండుగ చేస్తారు. ఆ యింటి ముందే ఈ మధ్య ఐ.టి.డి.ఎ. వారు వేసిన సోలార్ వీథిలైటు ఒక టుంది. ఆ లైటును చూశాడు సక్కు. మళ్ళీ తుపుక్కునా వూశాడు.

'ఈ గార్నమింటోలు ఈ పన్లెందుకు సేస్తారో ఎవుడికీ బోదపడదు... ఈ లైటుకి - ఆ నుయ్యికి తేడా యేటి? అందల నీర్లేదు - యిది ఏసిన కాన్నించీ ఎలగలేదు...' అనుకున్నాడు.

అక్కడ పందిరి వెయ్యటానికి రాటల కోసం ఓ పది-పదిహేనుమంది గిరిజనులు గొడ్డళ్ళు భుజాన వేసుకొని బయల్దేరారు.

వాళ్ళలో నడివయస్కులు మొలచుట్టూ గుడ్డ చుట్టుకున్నారు. అది మాసిపోయి జేగురు రంగు లోకి మారిపోయింది. ఆ గుడ్డ తప్ప వాళ్ళ ఒంటి మీద మరే ఆచ్ఛాదనా లేదు.

కొంతమంది కుర్రాళ్ళు మోకాళ్ళ మీదకి కచ్చ కట్టుకొని బనీన్లు వేసుకున్నారు. ఒకరిద్దరు చేతు లేని రంగు రంగుల బొమ్మల బనియన్లు కూడా వేసుకున్నారు.

సుక్కు ఇంట్లోకెళ్ళి కండువా భుజాన వేసుకొని బయటికొచ్చాడు.

"ఎక్కడికిరా?... సంతకా?..." జన్నితాత అడి గేడు సుక్కుని.

"ఔను, నువ్వూ, మంగడూ బయల్దేరండెహె... మంటి బుక్కడంనాగ ఊరుకుంతే నాబం నేదు... ఇయ్యాల ఐదరాబాదు నుంచి కమీసనరోడొత్త న్నాడట... కూనేరునాయుడు సెప్పేడు... ఆ కమీసనరోడు మన గిరిజనులకు కమీసనరట... ఇవరంవంతా ఇదా ఈ కాయితంల రాస్సేను... ఇది అతగాడికిచ్చి అన్నీ సెప్పిద్దుంగానీ..." ఆవే శంగా అన్నాడు సుక్కు.

ఆ మాటలకు నిశ్శబ్దంగా నవ్వేడు జన్నితాత.

ఆ నవ్వు సుక్కు అమాయకత్వాన్ని ఊరడి స్తున్నట్టుంది... సుక్కు తలని ఆప్యాయంగా నిమురుతున్నట్టుంది.

ఇరవయ్యేళ్ళ క్రితం... సత్యం మాష్టారికి ముందు... పిండొడేల జంగిడితో వచ్చి పెద్దోళ్ళ యిన షావుకార్లకి - ఇప్పుడు ఈ సత్తిబాబులాంటి వాళ్ళకి తేడా ఏవీ కనబడలేదు జన్నితాతకి.

"పిచ్చోడా! ఈ కాంట్రాట్టర్లు, ఇంజనీరోల్లు... ఇల పింటోలే గార్నమెంటుకి పందిరాటల్లా..." అన్నాడు జన్నితాత.

"మీ సేతిల సేవుంతే... మీ కాల్ల పిక్క సత్తు వుంతే కాయితాలు కాదరా... గునపాల్తియ్యండి..."

జన్నితాత మాటలు పందిరాటల కోసం బయ ల్దేరుతున్న వాళ్ళ చెవుల్లో పడ్డాయి.

సుక్కు వాళ్ళకి సైగ చేశాడు.

వాళ్ళంతా ఇళ్ళల్లోకెళ్ళి గునపాలు తీసుకొచ్చి గుమిగూడేరు.

"ఓరె... పల్లపోలు ఈ కొండల మీద కెగబడత న్నది మనల్ని బాగుసేసియ్యాలని కాదరా - ఆలు బాగుపడ్డానికే... మనిల్లు మనవే సరుదుకోవాల... మన్నెవుడూ బాగుసెయ్యిద్రా... పదండి... మీ సత్తువుదీరా ఆ రాయి పగలగొట్టండి..." అంటూ జన్నితాత నూతివైపు కదిలాడు.

